జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥సంపుటి:1 ॥ సంచిక: 78॥ గురువారం॥ 13-8-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

13 ఆగస్టు 2026 - గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:02 సూర్యాస్తమయం - సా. 6:39 తిథి పాడ్యమి రా. 8:45 వరకు తరువాత విదియ సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం ఆశ్లేష ఉ. 6:03 వరకు తరువాత పూర్వ ఫల్గుని(పుబ్బ) యోగం వారియ మ. 12:13 వరకు కరణం స్తుఘ్నమ ఉ. 9:53 వరకు బవ రా. 8:45 వరకు వర్జ్యం సా. 5:22 నుండి సా. 6:52 వరకు దుర్ముహూర్తం ఉ. 10:14 నుండి ఉ. 11:05 వరకు మ. 3:17 నుండి సా. 4:08 వరకు రాహుకాలం మ. 1:55 నుండి మ. 3:30 వరకు యమగండం ఉ. 6:02 నుండి ఉ. 7:36 వరకు గుళికాకాలం ఉ. 9:11 నుండి ఉ. 10:46 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:26 నుండి తె. 5:14 వరకు అమృత ఘడియలు తె. 4:36 నుండి ఉ. 6:05 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:55 నుండి మ. 12:46 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున

# గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి




## దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలు పెంచాలని ఆదేశం

### ముంపు గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సూచన.. సీఎం సమీక్ష

రాష్ట్రంలో గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుతో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు ఎత్తిపోతలు నిర్వహించాలని సూచించారు. నీటిపారుదల శాఖ పనితీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్, ఆగస్టు 12 దేవాదుల ప్రాజెక్టు నుం చి గతంలో ఎన్నడూ లేని విధంగా తొమ్మిది పంపుల ద్వారా ఎత్తిపోతలు చేపడుతున్నట్లు మంత్రి వివరిం చారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టులకు సంబంధిం చిన ఎత్తిపోతల పనుల్లో చిన్నచిన్న సమస్యలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించా రు. గోదావరి నీటిని రైతులకు, సాగుభూములకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసర మైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. పలు ప్రాజెక్టుల పరిధిలో ఒకటి రెండు గ్రామాలు, కొద్దిపాటి వ్యవసాయ భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లింపులను వెంటనే పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటించి ముంపు గ్రామాలు, పునరావాసం, పరిహారానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు ఎలాంటి జాప్యం లేకుండా పరిహారం అందించాలని ముఖ్యమంత్రి తరువాయి 2 వ పేజీలో..



## రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలపై ఎస్ఐపీబీ చర్చ

### ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 20వ సమావేశం

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పనను వేగవంతం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, విద్యుత్, సమాచార సాంకేతికత, పర్యాటకం, ఆహార శుద్ధి రంగాలకు సంబంధించిన 37 ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశముందని అధికారులు వివరించారు.


అమరావతి, ఆగస్టు 12: ప్రతిపాదిత ప్రాజె క్టుల ఆర్థిక, సాంకేతిక, ఉ పాధి అవకాశా లు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాల అవస రాలు వంటి అంశాలను సమీక్షించారు. రాష్ట్రాని కి అధిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు పరిశ్రమల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయ డంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పెట్టుబడి దారులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ప్రముఖ పెట్టుబ డి గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని ప్రభు త్వం ముందుకు తీసుకెళ్తోంది. పరిశ్రమల రం గంతో పాటు విద్యుత్, ఐటీ, పర్యాటక, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో తరువాయి 2 వ పేజీలో..



## ఒకేసారి ఇళ్ల మంజూరుకు కేంద్రాన్ని కోరిన పొంగులేటి

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12:ప్రధానమంత్రి ఆవాస్ యోజన-- గ్రామీణ్ 2.0 కింద తెలంగాణ రాష్ట్రానికి 11 లక్షల 56 వేల 915 ఇళ్లను ఒకేసారి కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ తరువాయి 2 వ పేజీలో..



## యువతకు ప్రధాని మోదీ కీలక సూచనలు

### అడ్డదారులు ఎంచుకుంటే జీవితంలో తీవ్ర నష్టాలు

### సోషల్ మీడియా, రీల్స్ విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 12:నేటి తరం యువత జీవితంలో అడ్డదా రుల వెంట పడకుండా సరైన మార్గాన్ని ఎంచుకో వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించా రు. షార్ట్‌కట్ మార్గాలు చివరకు తీవ్ర నష్టాలకు దారితీస్తాయని హెచ్చరించారు. సోషల్ మీడియా ప్రభావం, ఇన్‌ఫ్లుయెన్స ర్లు, రీల్స్ విషయంలోనూ యువత అప్రమ త్తంగా ఉ ండాలని సూచించారు. ఢిల్లీలో మాజీ -2 వ పేజీలో..

## తెలంగాణ నీటి వాటాపై రాజీ ప్రసక్తే లేదు

### జీఆర్ఎంబీ సమావేశంలో హక్కుల కోసం గట్టిగా వాదిస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, ఆగస్టు 12 ( మన దీపం ): నదీ జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ బోమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం అనుసరించిన విధానాల వల్ల నీటి కేటాయిం పుల్లో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపిం చారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం హాజరై తెలంగాణకు రావాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం బలంగా వాదిస్తుం దని చెప్పారు. బీఆర్ఎస్ (మిగతా 2వ పేజీలో)

## మేడిగడ్డ.. కేసీఆర్‌కు మళ్లీ నోటీసులు

### భూపాలపల్లి జిల్లా కోర్టు కీలక ఆదేశాలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు కోర్టు మళ్లీ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు కేసు విచారణకు సంబంధించి కేసీఆర్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది.





## ఉప్పాడ తీర రక్షణకు ఐఐటీ-మద్రాస్‌తో ఒప్పందం

### పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎం.ఒ.యు కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

### రూ.323 కోట్లతో తీర రక్షణ గోడ నిర్మాణానికి శ్రీకారం

### డిజైన్, డీపీఆర్, సాంకేతిక పర్యవేక్షణ బాధ్యతలు ఐఐటీ-మద్రాస్‌కు

### నవంబర్ నుంచి పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు

సముద్ర కోతతో ఏటా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్న కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంతానికి శాశ్వత రక్షణ కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఉప్పాడ తీర రక్షణ గోడ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక రూపకల్పన, సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీ, నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలను ఐఐటీ-మద్రాస్‌కు అప్పగిస్తూ బుధవారం మంగళగిరిలో అవగాహన ఒప్పందం కుదిరింది.

మంగళగిరి, ఆగస్టు 12: ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో సంవత్సరాలుగా తీర కోత సమస్యతో బాధపడుతున్న ఉప్పాడ ప్రజలకు ఉపశమనం లభించనుందనే ఆశ లు వ్యక్తమవుతున్నాయి. సముద్ర అలల ప్రభావంతో గ్రామాల భూములు క్రమంగా కోల్పోతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధా న్యంతో ముందుకు తీసుకెళ్తోంది. ఉప్పాడ తీర ప్రాంత పరిరక్షణ కోసం రూ.323 కోట్ల అంచనా వ్యయంతో తరువాయి 2 వ పేజీలో..

## నేటి రాశి ఫలాలు

మేషం: అనుకున్న వ్యవహారాలు ముందుకు సాగవు. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. కొన్ని విషయాలలో బంధువులు, మిత్రులతో మాటపట్టింపులు కలుగుతాయి. ఆర్థిక సమస్యలు సతమతం చేస్తాయి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగాలలో అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.

వృషభం: సమాజంలో పేరు కలిగిన వ్యక్తులతో పరిచయాలు విస్తృతమవుతాయి. ఇంటా బయట మీ మాటకు విలువ పెరుగుతుంది. చిన్ననాటి మిత్రుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. సోదరుల నుంచి ధన సహాయం అందుతుంది. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఆశించిన మార్పులుంటాయి.

మిధునం: ఇంటా బయట పరిస్థితులు అనుకూలిస్తాయి. విద్యార్థులకు నూతన అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు కలుగుతాయి. వాహన యోగం ఉన్నది. పనులలో అవాంతరాలు అధిగమిస్తారు. వ్యాపార, ఉద్యోగాలు సంతృప్తికరంగా సాగుతాయి.

కర్కాటకం: ముఖ్యమైన పనుల్లో జాప్యం కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహపరుస్తాయి. వృత్తి ఉద్యోగాలలో పని ఒత్తిడి పెరుగుతుంది. దూరపు బంధువుల నుండి ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగాలలో పని ఒత్తిడి అధికమవుతుంది.

సింహం: ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఇంటాబయటా సమస్యలు బాధిస్తాయి. ఆరోగ్య విషయంలో కొంత శ్రద్ధ వహించాలి. చేపట్టిన పనులు మధ్యలో విరమిస్తారు. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ఉద్యోగాలు అంతంతమాత్రంగా ఉంటాయి.

కన్య: చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ఆప్తుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. బంధువులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. కుటుంబ సభ్యులతో గృహమున ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు ఆశించిన విధంగా రాణిస్తాయి. ఉద్యోగాలలో బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారు.

తుల: చేపట్టిన పనులలో వ్యయప్రయాసలు అధికమవుతాయి. బంధువులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులు కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యుల ప్రవర్తన వలన మానసిక చికాకులు కలుగుతాయి. ముఖ్య వ్యవహారాలలో అవాంతరాలు తప్పవు. వ్యాపార,ఉద్యోగాలలో నూతన సమస్యలు ఎదురవుతాయి.

వృశ్చికం: గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. ఆర్థిక వ్యవహారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి. సోదరులతో స్థిరాస్తి ఒప్పందాలు చేసుకుంటారు. కొనుగోలు ప్రయత్నాలు అనుకూలంగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో మరింత ఉత్సాహంగా పని చేసి అధికారుల అనుగ్రహం పొందుతారు.

ధనస్సు: కీలక వ్యవహారాలు మందగిస్తాయి. ఇంటా బయట ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. సోదరులతో అకారణ కలహ సూచనలు ఉన్నవి. నూతన ఋణ యత్నాలు చేస్తారు. ఆరోగ్య విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులుంటాయి.

మకరం: అనుకున్న పనులు అనుకున్న రీతిలో సాగుతాయి. మిత్రుల నుంచి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపార ప్రారంభానికి చేసే ప్రయత్నాలు వేగవంతం చేస్తారు. ప్రభుత్వ అధికారులతో చర్చలు సఫలమవుతాయి. వృత్తి ఉద్యోగాలలో కీలక మార్పులు కలుగుతాయి.

కుంభం: నిరుద్యోగులకు నూతన ఉద్యోగాలు దక్కుతాయి. వృత్తి ఉద్యోగాలలో మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. సన్నిహితులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. వ్యాపారాలు లాభాల బాటలో సాగుతాయి. సంతానం విద్యా విషయాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి.

మీనం: ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూర ప్రయాణాలు వాయిదా వేయటం మంచిది. నూతన ఋణయత్నాలు సాగిస్తారు. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయటం మంచిది కాదు. ఉద్యోగాలలో ఊహించని సమస్యలు చోటుచేసుకుంటాయి. ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవడం మంచిది.



# ఉప్పాడ తీర రక్షణకు ఐఐటీ-మద్రాస్‌తో ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అమలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ నిధి ఆమోదంతో చేపట్టనున్న ఈ పనులకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు నిర్మాణ పనుల అమలు బాధ్యతలను నిర్వహించనుంది. తీర ప్రాంతాల్లో పెరుగుతున్న సముద్ర కోత వల్ల ప్రజల జీవనోపాధి, నివాస ప్రాంతాలు, మౌలిక సదుపాయాలు ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టు అత్యంత అవసరమైందని అధికారులు పేర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపడుతున్న ఈ ప్రణాళిక తీర ప్రాంత రక్షణలో ఒక మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు.ప్రాజెక్టు అమలులో ఐఐటీ-మద్రాస్ కీలక పాత్ర పోషించనుంది. తీర కోత తీవ్రత, సముద్ర ప్రవాహాల దిశ, అలల ప్రభావం, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఉప్పాడ పరిస్థితులకు అనుగుణంగా అత్యుత్తమ రక్షణ నమూనాను రూపొందించనున్నారు. సముద్ర ఇంజనీరింగ్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల బృందం ఈ అధ్యయనాన్ని నిర్వహించి భవిష్యత్తులో కూడా తీర ప్రాంతం సురక్షితంగా ఉండేలా నిర్మాణాల రూపకల్పన చేయనుంది. దీని ద్వారా కేవలం తాత్కాలిక పరిష్కారం కాకుండా దీర్ఘకాలిక రక్షణ చర్యలు అమలులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉప్పాడ తీర ప్రాంతం గత కొన్ని దశాబ్దాలుగా సముద్ర కోత సమస్యను ఎదుర్కొంటోంది. సముద్రం ముందుకు చొచ్చుకురావడంతో పలు ప్రాంతాల్లో భూములు, రహదారులు, నివాస ప్రాంతాలు నష్టపోయాయి. ముఖ్యంగా మత్స్యకార గ్రామాలు తీవ్ర ప్రభావానికి గురయ్యాయి. అనేక కుటుంబాలు తమ ఆస్తులను కోల్పోవడంతో పాటు జీవనోపాధి విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో శాశ్వత రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలనే డిమాండ్‌ను స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నో సంవత్సరాలుగా వ్యక్తం చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ డిమాండ్ కార్యరూపం దాల్చే దిశగా అడుగులు పడటంతో స్థానికుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. ఐఐటీ-మద్రాస్‌తో ఒప్పంద ప్రక్రియ పూర్తికావడంతో ప్రాజెక్టు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. అవసరమైన సాంకేతిక



నివేదికలు, రూపకల్పనలు సిద్ధమైన వెంటనే నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రానున్న నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించే అవకాశం ఉంది. పనులు ప్రారంభమైన తర్వాత దశలవారీగా తీర రక్షణ గోడ నిర్మాణాన్ని పూర్తి చేసి సముద్ర కోతను నియంత్రించేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి శరవణన్, పాడా డైరెక్టర్ ఎన్.వి. శివరామ ప్రసాద్, ఐఐటీ-మద్రాస్ ఓషన్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఎ. సన్నాసిరాజ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యనిర్వాహక సంచాలకురాలు ఖతీబ్ కౌసర్ బానో, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ప్రధాన ఇంజనీర్ జి.వి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. ఉప్పాడ తీర ప్రాంత ప్రజల భద్రత, మత్స్యకార గ్రామాల రక్షణ, భవిష్యత్ తరాలకు సురక్షిత తీరాన్ని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయాలని అధికారులు సంకల్పం వ్యక్తం చేశారు. దీంతో తూర్పు గోదావరి తీర ప్రాంత రక్షణలో కొత్త అధ్యాయానికి నాంది

# గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీటిని నింపేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్య పెంపుపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల వినియోగంపై దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీటి నిల్వలు చేపట్టడం లేదని సమావేశంలో చర్చ జరిగింది. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీల్లోనూ పలు లోపాలు ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ సూచనలను పూర్తిగా పాటించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ అంశంపై సంబంధిత సంస్థతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## యువతకు ప్రధాని మోదీ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. రైల్వే స్టేషన్లలో కనిపించే 'షార్ట్‌కట్ విల్ కట్ యు షార్ట్' అనే హెచ్చరికను ప్రధాని గుర్తుచేశారు. ఈ సందేశం కేవలం రైల్వే పట్టాలకు మాత్రమే కాకుండా మన నిజ జీవితానికి కూడా వర్తిస్తుందని చెప్పారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులో ఉన్నప్పటికీ త్వరగా వెళ్లాలనే తొందరలో కొందరు ప్రమాదకరంగా రైల్వే పట్టాలు దాటుతుంటారని, ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు. జీవితంలోనూ తాత్కాలికంగా సులభంగా కనిపించే అడ్డదారులు భవిష్యత్తులో పెద్ద సమస్యలకు కారణమవుతాయని మోదీ పేర్కొన్నారు. యువత కష్టపడి, బద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలు చదవాలని సూచన యువత తప్పుడు మార్గాలను విడిచిపెట్టి అర్థవంతమైన జీవన గమనాన్ని ఎంచుకోవాలని ప్రధాని సూచించారు. తాము అభిమానించే, ఆరాధించే మహనీయుల జీవిత చరిత్రలను చదవాలని చెప్పారు.

## మేడిగడ్డ.. కేసీఆర్‌కు మళ్లీ నోటీసులు

గత విచారణల సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌కు పంపిన నోటీసులు ఆయనకు అందలేదని తేలడంపై న్యాయమూర్తి.. ఈసారి ఎలాంటి సాంకేతిక విఘాతాలు లేదా డెలివరీ సమస్యలు తలెత్తకుండా పక్కాగా నోటీసులు అందజేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నోటీసుల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతివాదికి సమాచారం అందినట్లు రుజువులను న్యాయస్థానం ముందు ఉంచాన్నారు. పిటిషన్‌లో పేర్లు ఉన్న ప్రతివాదులందరికీ నోటీసులు సమర్పించాల్సిన బాధ్యతను సంబంధిత యంత్రాంగానికి కోర్టు అప్పగించింది. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో నాణ్యతా లోపాలు జరిగాయని, అలాగే నిధుల వినియోగంలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ గతంలో రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన ఒక ప్రైవేట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టు సంస్థలకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది.

## బకాయిలు వసూలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సక్రమంగా వ్యాపారం నిర్వహించే మిల్లర్లను ప్రోత్సహిస్తూనే, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మొండి బకాయిదారులైన మిల్లర్లపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వయం సహాయక మహిళా సంఘాలకు రైస్ మిల్లింగ్ రంగంలో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ధాన్యం కేటాయింపులు, మిల్లింగ్ ప్రక్రియలో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థికంగా కొత్త అవకాశాలు కల్పించాలని భావిస్తోంది. ధాన్యం నిల్వ సమయంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు ఆధునిక 'సైలో బ్యాగ్' సాంకేతికతను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## తెలంగాణ నీటి వాటాపై రాజీ ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్‌లో పండించిన ధాన్యానికి ఎంత ధర వచ్చిందో కేటీఆర్ వెల్లడించాలని సవాల్ చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 1.5 కోట్ల చొప్పున భూమిని కేటాయించగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 90 లక్షలకే భూములు ఇచ్చిందని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగానే ప్రస్తుత ప్రభుత్వం భూ కేటాయింపులు చేసిందన్నారు. ఐదు ఎకరాలను రూ. 7.5 కోట్లకు కేటాయించామని, ఆ భూమి విలువ రూ. 200 కోట్లని కేటీఆర్ ఏ ప్రాతిపదికన చెబుతున్నారో వివరించాలని ప్రశ్నించారు. హైదరాబాద్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎ×ూ) విధానం హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుందని పేర్కొన్నారు.

## కేంద్రాన్ని కోరిన పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పంపిన లేఖను ప్రస్తావిస్తూ రాష్ట్రానికి ఇళ్ల కేటాయింపును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్--2024' ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి 11.56 లక్షలకుపైగా గ్రామీణ పేద కుటుంబాలను గృహ సహాయానికి అర్హులుగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి వివరించారు. అర్హుల నిర్ధారణ, అనర్హుల తొలగింపు ప్రక్రియ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ కేంద్రం ఇంకా లక్ష్యాలను ప్రకటించలేదన్నారు. గత 12 సంవత్సరాలుగా పేదల ఇళ్ల నిర్మాణం ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో భారీగా డిమాండ్ పేరుకుపోయిందని తెలిపారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని పొంగులేటి పేర్కొన్నారు. కేంద్ర సహాయం, రాష్ట్ర వాటాకు అదనంగా ప్రతి పేద కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర బడ్జెట్‌లో ఇప్పటికే కేటాయించామని కేంద్ర మంత్రికి వివరించారు. పీఎంఏవై--గ్రామీణ్ కింద ఇళ్ల కేటాయింపును ప్రకటించేందుకు తెలంగాణకు రావాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి ఆహ్వానించారు. కేంద్ర మంత్రి స్వయంగా రాష్ట్రాన్ని సందర్శించి ఇళ్ల మంజూరు ప్రకటన చేస్తే గ్రామీణ పేదలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రజలకు అది చారిత్రాత్మక సందర్భంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలపై ఎస్ఐపీబీ చర్చ

మొదటి పేజీ తరువాయి

భారీ స్థాయి పెట్టుబడులు ప్రతిపాదించబడినట్లు సమావేశంలో వెల్లడైంది. ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి ఈ పెట్టుబడులు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఎస్ఐపీబీ ద్వారా అనేక పెట్టుబడి ప్రతిపాదనలు ఆమోదం పొందగా, వాటి అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రతిపాదనలు మాత్రమే కాకుండా ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గత సమావేశాల్లోనూ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డి, వాసంశెట్టి సుభాష్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రతిపాదిత ప్రాజెక్టులపై శాఖల వారీగా అభిప్రాయాలు వెల్లడించి అమలు అవకాశాలను సమీక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి సృష్టి లక్ష్యాలకు అనుగుణంగా భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో పరిశీలించిన ప్రాజెక్టులు ఆమోదం పొంది అమలులోకి వస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభించడంతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి వేగం పెరుగుతుందని భావిస్తున్నారు.

# శ్వేత సంపాదకీయం

**గురువారం 13-8-2026**

## డీ లిమిటేషన్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు!

కాలనుగుణంగా నడుచుకోవడం..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవిడం పాలకుల కర్తవ్యం. శ్రీరాముడంతటి వాడు ప్రజల మనసెరిగి పాలన చేశారు. పూర్వం రాజులంతా అలాగే నడుచుకునే వారు. అలాకాకుండా పీడించిన వారు చరిత్రలో కనుమరుగయ్యారు. నిరంకుశంగా పాలించిన వారు సైతం చరిత్ర లేకుండా పోయారు. భారతదేశంలో అనేకానేక సమస్యలు ఇప్పుడు వస్తున్నాయి. వాటిని పట్టించుకోవడం మానేసిన అధికార, విపక్ష సభ్యులు తమ మానాన తాము సాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్లమెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేవీ పెద్దగా చర్చించడం లేదు. పాలకులు అనుకున్నది మాత్రమే చట్టంగా మారుతోంది. దానిపైనా చర్చలు లేవు. విపక్షాలు కూడా గందరగోళం సృష్టించి బయపటడడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నీరుగారి పోయాయి. ఎవరి పట్టు వారు పట్టడంతో రోజూ సభలను వాయిదా వేయడం మినహా ముందుకు కదలడం లేదు. జంతర్‌మంతర్ ఘటనకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా వచ్చి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేయడంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగడమే లేదు.

మరో వైపు పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేస్తున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. ఇండియా కూటమి భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలో ఉన్న జార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీతో అధికార పార్టీ సభ్యులకు అవకాశం లభించింది. అందుకే జార్ఖండ్‌పై జవాబ్‌దో అంటూ ఎదురుదాడికి దిగారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును పత్రికలు, ఛానళ్లు కవర్ చేస్తూ...తమవంతు బాధ్యతను నిర్వహి స్తున్నాయి. నిజానికి వర్షాకాల సమావేశాల్లో ఏవో అద్భుతాలు జరుగుతాయనుకున్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఐ బిల్లు, వికసిత్ భారత్ శిక్షా అనుసంధాన్ బిల్లు మొదలైన వాటిని ఆమోదం పొందేలా మోడీ వ్యూహం సిద్ధం చేసుకున్నారని అంతా భావించారు.

నిజానికి ఈ బిల్లులను ఆమోదింపచేసేందుకు నరేంద్రమోదీ బృందం రంగం సిద్ధం చేసింది. బెంగాల్‌లో విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలను చీల్చి ఒక అనామక పార్టీలో చేరేలా చేశారు. ఉద్దవ్ థాక్రేకు చెందిన శివసేన ఎంపీలను తమ వైపుకు లాగారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీ వైపునకు తిప్పుకున్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిన తర్వాత ఇండియా కూటమినుంచి వైదొలగిన డీఎంకేతో బేరసారాలు ఆడారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీతో కూడా మంతనాలు జరిపారు. ఏ పార్టీనైనా ఎప్పుడైనా చీల్చగల, ఎవరినైనా దెబ్బతీయగల నరేంద్రమోదీ ఏదైనా సాధించగలరని ఎన్‌డిఎ మద్దతుదారులంతా భావించారు. కానీ ఇలా తలకిందులు అవుతుదని వారు కూడా భావించి ఉండరు. బహుశా మోడీ కూడా ఇలా జరుగుతుందని ఊహించి ఉండరు. అంతా తాను అనుకున్నట్లుగా సజావుగా సాగిపోతుందని అనుకుని ఉంటారు. నిజానికి పార్లమెంట్ ప్రారంభం రోజే మోడీ సభకు హాజరై ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కాక్రోచ్ పార్టీ ఉద్యమంతో అంతా తలకిందులయ్యింది. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల ఆందోళన, మోదీని అవహేళన చేయడం, ఆయన ప్రతి చర్యనూ ప్రశ్నించడం వంటివన్నీ మోదీ నాయకత్వాన్ని నిలదీస్తూ వచ్చాయి. ఆందోళన ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడం కూడా ఓ రకంగా ఎదురుదెబ్బగానే భావించాలి. ఢిల్లీలో విద్యార్థుల నిరసన దేశ వ్యాప్తంగా అనేక నగరాల్లో ప్రకంపనలు సృష్టించడంతో బీజేపీ, సంఘ్‌ను పునరాలోచనలో పడేలా చేశాయనడంలో సందేహం లేదు. ఇప్పుడు దాని ప్రభావంతోనే జార్ఖండ్‌లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే దీనివెనక ఎవరి హస్తం ఉందన్న ఆరా తీస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పాలకులు ప్రజల మనసెరిగి ప్రవర్తించాలి. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా సాగాలి. ఇప్పటికైనా విద్యార్థుల ఆందోళనలను సానుకూల దృక్పంథంతో పరిశీలిస్తే, సమస్యను పరిష్కరిస్తే మంచిది. ఇదొక్కటే కాదు.. అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. నిరుద్యోగం, వైద్యరంగం, అధిక ధరలు, వంటివాటిని యుద్ధప్రాతిపదిక పరిష్కరించాలి. డీ లిమిటేషన్ ప్రజలకు అవసరం లేని వ్యవహారం. ఇది కేవలం రాజకీయ పార్టీలకు సంబంధించినదే కనుక దీనిని పక్కన పెట్టడం మంచిది. మహిళా బిల్లును ప్రస్తు పార్లమెంట్ సభ్యుల సంఖ్యకే పరిమితం చేయడం మంచిది. ఎంపిలు పెరిగితే ఆర్థిక భారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఈ దిశగా కృషి చేయకుంటే మోడీ సర్కార్‌కు కష్టాలు తప్పవు. దేశలో పెరుగుతన్న నిరుద్యోగ సమస్యలతో పాటు, అధిక ధరలు, దోపిడీలు, సైబర్ మోసాలు వంటివన్నీ పరిస్కరించదగ్గ సమస్యలే. కనుక వీటిపై మోడీ సర్కార్ దృష్టి సారిస్తే ప్రజలు ఆదరిస్తారు.

# మహిళా బిల్లు ముద్దు..డీలిమిటేషన్ వద్దు

**ప్రస్తుత సంఖ్య ఆధారంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు.. తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తీర్మానం**





చెన్నై,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలను ప్రవేశపెడుతోంది. మొన్న రాష్ట్రగీతం, నిన్న నీట్.. నేడు డీలిమిటేషన్‌పై తీర్మానాలను తీసుకువచ్చింది. లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్‌కు తాము అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్న తమిళనాడుకు డీలిమిటేషన్‌తో నష్టం జరుగు తుందని అన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నిటికీ నష్టమని చెప్పారు.

ఈ తీర్మానంలో సీఎం విజయ్ మొత్తం మూడు డిమాండ్స్‌ను కేంద్రం ముందుంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను ఎప్పటికీ 543 వద్ద స్తంభింపజేయాలని అన్నారు. రాష్ట్రాలకు ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను శాశ్వతం చేయాలని అన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని అన్నారు. నియోజకర్గాల పునర్ వ్యవస్థీకరణ (ఆ÷తిపతిబిజీబితినీని) కోసం కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చింది. ప్రస్తుతమున్న 543 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లొచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ముందు మూడు డిమాండ్లు ఉంచారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయాలని చూస్తోంది. ఈ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో రాజకీయ సమీకరణాల మార్పులతో ఎన్డీయే బలం మరింత పెరిగిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కేంద్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చేందుకు మరోసారి ప్రయత్నిస్తుందన్న వార్తలు వచ్చాయి. అయితే, డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# నేటినుంచి శ్రావణ మాసం ప్రారంభం

**శుభ కార్యాక్రమాలకు అనువైన మాసం.. అనేక పూజాది వ్రతాలకు పవిత్ర మాసం**





యాదగిరిగుట్ట,ఆగస్ట్12: హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం విశిష్టమైనదిగా భావిస్తారు. చాంద్రమానం ప్రకారం.. తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. పౌర్ణమి తిథి రోజు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు కాబట్టి ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. అలాగే.. స్థితికారుడైన శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కాబట్టి శ్రావణ మాసం అని కూడా వచ్చిందని చెబుతారు. ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా హిందు ఆచారాన్ని పాటించే వారి నమ్మకం.

దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణ మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘసుమంగళీ ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పురాణోక్తి.. తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణ మాసంలో శివ కేశవులను నిష్టతో, అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈమాసంలో ప్రతి రోజూ విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని నమ్మకం. వివాహాది శుభకార్యాలకు, మంగళ గౌరీ నోములకు, వరలక్ష్మి వ్రతానికి, అన్నాచెల్లెళ్ల బంధాన్ని ముడివేసే రాఖీ పౌర్ణమి వంటి పండుగలకు శ్రావణ మాసం పెట్టింది పేరు. తెలుగు పంచాంగం ప్రకారం ఐదో మాసమైన శ్రావణ మాసంలో పండుగలు, వ్రతాలతో పాటు శుభకార్యాలు కూడా ఎక్కువగానే జరుగుతాయి. అందుకే శ్రావణ మాసాన్ని శుభాల మాసమని అంటారు. శుభాల మాసమైన శ్రావణ మాసంలో పౌర్ణమి నాటి చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావణ మాసమని పేరు వచ్చింది. హిందూ సంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో ఏ పని చేసినా శుభకరమని భావిస్తారు.

శ్రావణంలో రానున్న పుణ్య తిథులు - పండుగలు ఇలావున్నాయి. ఆగస్టు 13, గురువారం నుంచి శ్రావణ మాసం ప్రారంభం అవుతుంది. ఆగస్టు 13, గురువారం శ్రావణ శుద్ధ పాడ్యమి: శ్రావణ మాసం ప్రారంభం

గస్టు 14, శుక్రవారం శ్రావణ శుద్ధ విదియ చంద్రోదయం, శ్రావణ మాసం మొదటి శుక్రవారం, ఆండాళ్ తిరు నక్షత్రం, ఆండాళ్ తిరుపురంగా భావిస్తారు. ఆగస్టు 15, శనివారం శ్రావణ శుద్ధ తదియ. శ్రీనివాసుడికి

ఇష్టమైన రోజు. ఆగస్టు 16, ఆదివారం, శ్రావణ శుద్ధ చవితి: నాగ చతుర్థి, కశ్యప మహర్షి జయంతి కూడా.

ఆగస్టు 17, సోమవారం, శ్రావణ శుద్ధ పంచమి: నాగ పంచమి, గరుడ పంచమి, సింహ సంక్రమణం, శృంగేరి శ్రీ విధుశేఖర భారతీతీర్థ స్వామి వారి జన్మదినం, నారాయణ వనం శ్రీ వీరభద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఆగస్టు 18, మంగళవారం శ్రావణ శుద్ధ షష్టి: కల్కి జయంతి. ఆగస్టు 21, శుక్రవారం శ్రావణ శుద్ధ నవమి: శ్రీ వరలక్ష్మి వ్రతం, శ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి, తిరుచానూరు శ్రీ పద్మావతి తాయారు అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహిస్తారు. ఆగస్టు 22, శనివారం శ్రావణ శుద్ధ దశమి: తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. ఆగస్టు 23, ఆదివారం శ్రావణ శుద్ధ ఏకాదశి: సర్వ ఏకాదశి, శ్రావణ పుత్రదా ఏకాదశి అని కూడా అంటారు. ఆగస్టు 25, మంగళవారం శ్రావణ శుద్ధ త్రయోదశి: తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు సమాప్తి, పక్ష ప్రదోషం, భౌమ ప్రదోషం. ఆగస్టు 26, బుధవారం శ్రావణ శుద్ధ చతుర్దశి: ఓనం పండుగ, రుగ్వేదీనాం ఉపాకర్మ, నారాయణ వనం శ్రీ వీరభద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు సమాప్తి కానున్నాయి. ఆగస్టు 28, శుక్రవారం శ్రావణ శుద్ధ పౌర్ణమి: రాఖీపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, వైఖానస మహాముని జయంతి, హయగ్రీవ జయంతి, శ్రావణాల పౌర్ణమి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తిరు నక్షత్రం, మృకండ మహర్షి జయంతి కూడా. ఆగస్టు 29, శనివారం శ్రావణ బహుళ పాడ్యమి: గాయత్రీ జపాలకు మంచిది. ఆగస్టు 30, ఆదివారం శ్రావణ బహుళ విదియ: శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన దినోత్సవం. ఆగస్టు 31, సోమవారం శ్రావణ బహుళ తదియ/ చవితి: పుబ్బ కార్తె ప్రారంభం, సంకష్టహర చవితి కూడా. సెప్టెంబర్ 2, బుధవారం శ్రావణ బహుళ పంచమి/షష్టి: బలరామ జయంతి, తాళ్లపాక శ్రీ సిద్దేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం. సెప్టెంబర్ 4, శుక్రవారం శ్రావణ బహుళ అష్టమి: గోకులాష్టమి, శ్రీ కృష్ణాష్టమి, జన్మాష్టమి, తిరుమల శ్రీవారి ఆస్థానం, గోశాలలో గోపూజ, తాళ్లపాక శ్రీ సిద్దేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు సమాప్తం. సెప్టెంబర్ 5, శనివారం శ్రావణ బహుళ నవమి: గురుపూజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం. సెప్టెంబర్ 7, సోమవారం శ్రావణ బహుళ ఏకాదశి: సర్వ ఏకాదశి. సెప్టెంబర్ 8, మంగళవారం శ్రావణ బహుళ ద్వాదశి/ త్రయోదశి: పక్ష ప్రదోషం, భౌమ ప్రదోషం. సెప్టెంబర్ 9, బుధవారం శ్రావణ బహుళ చతుర్దశి: మాసశివరాత్రి. సెప్టెంబర్ 11, శుక్రవారం శ్రావణ బహుళ అమావాస్య: పోలాల అమావాస్య ఈ రోజుతో శ్రావణ మాసం సమాప్తమవు తుంది. శ్రావణ మాసంలో రానున్న పండుగలను శాస్త్రంలో సూచించిన విధంగా, పురాణాల ప్రకారం జరుపుకుంటే మంచిది.

# "అనే నేను" కార్యక్రమంలో భాగస్వాములు కండి



**స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సన్నద్ధం కావాలి**

**యువత దేశభక్తితో ముందుకు సాగాలి**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**

విజయనగరం, ఆగస్టు 12: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "అనే నేను" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు యువత సన్నద్ధం కావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం విజన్ 2047, రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ లకు అనుగుణంగా దేశ ప్రజలంతా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో దేశభక్తిని చాటి చెప్పేందుకు నీ దృష్టిలో భారతదేశం ఎలా ఉండాలి? దేశ అభివృద్ధి కోసం నువ్వు ఏం చేయాలనుకుంటున్నావు? 60 సెకండ్ల వీడియో సెల్ఫీ వీడియోను ~ూ్రా ాటటఅఎ్ఖుశ్రీ చీవఆం పేజీని ట్యాగ్ చేయాలని, ఛూఖతీఅవతీం×అచీ్ఏఅశీఅదీబఅశ్రీఎఅఅస్త్ర తో పోస్ట్ చేయాలన్నారు. మీరు ఇచ్చిన సందేశాత్మకమైన ఆలోచన వీడియో చూసి ఇతరులలో స్ఫూర్తి నింపే విధంగా ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. చైతన్యవంతంగా ఆలోచన చేసే యువకులు ఆలోచన నేడు దేశానికి ఎంతో అవసరమని, యువత దేశభక్తితో ముందుకు సాగాలని కోరుతూ, మీకు వచ్చిన ఆలోచన చిన్నదైనా... దేశ భవిష్యత్తుకు అది పెద్ద అడుగు కావచ్చనీ, అందుకే సోషల్ మీడియా ద్వారా చైతన్యపరిచే విధంగా వీడియో చేసి **#PartnersInNationBuilding #MyIndiaMyVision**

**#IndependenceDay2026 #AneNenu** ట్యాగ్ చేయాలన్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా నాడు స్వాతంత్రాన్ని పొందామని, స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న మనమంతా ఒకటే అనే భావనతో, ప్రతి ఇంటా ముువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడిస్తూ, యువత స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొనాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# గంజాయి రహిత జిల్లాగా ఎన్టీఆర్ జిల్లా

**గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ఉక్కుపాదం**

**గంజాయి సమాచారం అందిస్తే బహుమతి ---**

**వివరాలు పూర్తిగా గోప్యం**

**గంజాయి సేవించారనే నిర్ధారణ లేకుండా ఎలాంటి సంఘటనలనూ గంజాయితో ముడిపెట్టవద్దు**

విజయవాడ: ఆగస్టు 12,2026: ఎన్టీఆర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో నిరంతరాయంగా కృషి చేసి గణనీయమైన ఫలితాలను సాధించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు తెలిపారు.

జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం ఎన్‌కార్డ్, నషా ముక్త్ భారత్ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షత వహించారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, డీసీపీ అడ్మిన్ కె.వి.జి.సరిత, ఈగల్ అధికారి రవీంద్ర, జిల్లా వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి వి.కామరాజు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విజయవాడకు సంబంధించి 'గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్' అనే నానుడి ఇకపై వినిపించకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. గంజాయి నిర్మూలనకు ఇప్పటికే 'డ్రగ్స్‌పై దండయాత్ర 1.1', 'డ్రగ్స్‌పై దండయాత్ర 2.0' వంటి కార్యక్రమాలను చేపట్టి జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన, నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఎవరికైనా గంజాయి సాగు, రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. గంజాయి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కలెక్టర్, పోలీస్ కమిషనర్ తెలిపారు. సమాచారం వాస్తవమని నిర్ధారణ అయితే నిబంధనల మేరకు తగిన బహుమతి అందజేస్తామని ప్రకటించారు.

'ఈగల్ ఛాలెంజ్'లో భాగంగా 1972కు సమాచారం అందించి బహుమతి పొందవచ్చు అని వారు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ వద్ద ఉన్న సమాచారాన్ని అధికారులకు అందించాలని కోరారు. ప్రమాదాలకు కారణమైన వారు, కొట్లాటలకు దిగిన వారు గంజాయి సేవించారనే ప్రచారంలో వాస్తవం లేదని అధికారులు స్పష్టం చేశారు. అనేక



సందర్భాల్లో సంఘటనలకు కారణమైన వ్యక్తులు మద్యం సేవించి ఉన్నట్లు గుర్తిస్తున్నామని, కేవలం అనుమానం ఆధారంగా ప్రతి సంఘటనను గంజాయి వినియోగంతో ముడిపెట్టడం సరికాదన్నారు. ఏదైనా సంఘటనలో గంజాయి సేవించారా లేదా అనే విషయాన్ని శాస్త్రీయ పరీక్షల ద్వారా నిర్ధారించిన తరువాత మాత్రమే దానిపై మాట్లాడాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఘన్టీఆర్ జిల్లాలో గంజాయి నియంత్రణకు సంబంధించి 100 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. పోలీస్ శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో అమలు చేస్తున్న గంజాయి నిరోధక విధానాలను ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలు కూడా మోడల్‌గా తీసుకుని అమలు చేస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్--ఒడిశా సరిహద్దు ప్రాంతంలో గతంలో గంజాయి సాగు జరుగుతున్న సుమారు 9 వేల ఎకరాలను ప్రభుత్వం పూర్తిగా నియంత్రించిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. గంజాయి సాగును గుర్తించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డ్రోన్లను విస్తృతంగా వినియోగించినట్లు వివరించారు. ప్రస్తుతం ఒక్క ఎకరంలో కూడా గంజాయి సాగు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత రెండు విడతల్లో నిర్వహించిన గంజాయి నిరోధక కార్యక్రమాల్లో భాగంగా 1,287 మందిని పాజిటివ్ కేసులుగా గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. మూడు నెలల అనంతరం వారిలో 840 మందికి తిరిగి పరీక్షలు నిర్వహించగా, 559 మందికి సంబంధించిన రిపోర్టులు అందినట్లు వివరించారు.




# చట్టాల గురించి యువతకు అవగాహన ఉండాలి

**ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి**

కామవరపుకోట : చట్టాల గురించి యువత అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కామవరపుకోటలోని శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీలక్ష్మి మాట్లాడుతూ చట్టం గురించి యువతకు తెలియాలనే అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత మారుతున్న సమాజంలో యువత సోషల్ మీడియా వేదికలకు, ప్రేమలకు ఆకర్షితులు కాకుండా ఉంటూ చదువుతో పాటు భవిష్యత్తు పట్ల ఒక స్పష్టమైన లక్ష్యం కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే యువత ఎలాంటి కేసుల్లోనూ చిక్కుకోకూడదని.. అలాగే డ్రగ్స్, ర్యాంగిగ్ లాంటి పెడధోరణులకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థినిలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ విషయంలో అవగాహన కలిగి ఉండడంతో పాటు తమను ఎవ్వరూ ఇబ్బంది పెడుతున్నా, వేధిస్తున్నా ధైర్యంగా తల్లిదండ్రులు లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు.

తడికలపూడి ఎస్.ఐ వల్లీ పద్మ మాట్లాడుతూ యువత సైబర్ క్రైం, డ్రగ్స్, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాలో చెడు వీడియోలకు ఎడిక్ట్ కాకూడదని.. సోషల్ మీడియా వల్ల మంచి, చెడు రెండూ ఉన్నాయని.. మంచికి మాత్రమే దానిని ఉపయోగించాలన్నారు. యుక్త వయస్సులో చెడు స్నేహాలు, ప్రేమలు, ఆకర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలోనే కొన్ని హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి ఎస్.ఐ విద్యార్థులకు వివరించారు. గంజాయి రవాణా - 1976 , ఫైనాన్షియల్ సైబర్ క్రైం - 1930, పోలీస్ హెల్ప్‌లైన్ - 112, చైల్డ్ హెల్ప్‌లైన్ - 1098 నెంబర్లకు ఫోన్ చేస్తే ఆపద నుంచి రక్షించుకోవచ్చన్నారు.

సీనియర్ అడ్వకేట్, మాస్టర్ ట్రైనర్ పి. రత్నరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సమాన తెలివితేటలే ఉంటాయని.. ఎవరు అయితే ఎక్కువ కష్టపడి జ్ఞానం పెంచుకుంటారో వారే మంచి అవకాశాలు అందిపుచ్చుకుంటారన్నారు. లోక్ అదాలత్ న్యాయ సలహాల కోసం 15100 హైల్ప్ లైన్ నెంబర్లో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, వీఆర్వో అహ్మద్, కాలేజ్ ప్రిన్సిపాల్ సీహెచ్. వేణుగోపాల్, ఎస్. ఉత్తమ్ గోపాల్, చింతలపూడి బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి నాగేంద్ర ఫణిదీప్, పీఎల్‌వీస్ వీరమళ్ల మధు, నిజాపరపు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.








# అవగాహనతో ఎయిడ్స్‌ను జయిద్దాం

**ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**హెచ్ఐవీని నియంత్రించడంలో క్రమం తప్పకుండా మందుల వినియోగం కీలకం**

**.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశలి**

విజయవాడ: ఆగస్టు 12,2026.


హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. అవగాహన, అప్రమత్తత, సకాలంలో వైద్య పరీక్షలు, క్రమం తప్పకుండా మందుల వినియోగంతో హెచ్ఐవీని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ర్యాలీని ప్రారంభించడంతో పాటు స్వయంగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హెచ్ఐవీ నివారణ, నియంత్రణ, చికిత్స, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నినాదాలు, ప్లకార్డులతో చైతన్యపరిచారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ఎయిడ్స్‌పై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. హెచ్ఐవీ పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయమైన సమాచారాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వ్యక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు, మందులను వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా వినియోగిస్తే హెచ్ఐవీని నియంత్రణలో ఉంచుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. హెచ్ఐవీపై అనుమానం ఉన్నవారు లేదా ప్రమాదకర పరిస్థితులకు గురైన వారు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. హెచ్ఐవీ నిర్ధారణ అయితే వైద్యుల సలహా మేరకు చికిత్స పొందుతూ మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు.

ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.స్మరణ రాజ్ మాట్లాడుతూ హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, వారిపట్ల వివక్ష చూపకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణలో అవగాహన కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ముఖ్యంగా యువతకు సరైన సమాచారం అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణపై బాధ్యతను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రవణ్ బాబు, అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ భాను నాయక్, ఐఈసీ జేడీ మంజుల, నర్సింగ్ విద్యార్థినులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా మరో ధిక్కరణ



హైకోర్టు సీరియస్

హైదరాబాద్, ఆగస్టు 12 (ఈవార్తలు): దిశ, తెలంగాణ బ్యూరో: రెవెన్యూ అధికారుల ఆదేశాలు లేకుండానే ఇష్టారాజ్యంగా కూల్చివేతలకు పాల్పడుతున్న హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయస్థానం గతంలో ఇచ్చిన స్టే ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ, కనీస సమాచారం లేకుండా ప్రహరీ గోడలు కూల్చివేయడాన్ని తీవ్రంగా పరిగణించిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం.. హైడ్రాపై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. మల్కాజిగిరి మండల పరిధిలోని వాణి కో ఆపరేటివ్ సొసైటీలో తమ స్థలాల జోలికి రావొద్దని గతంలో కోర్టు ఉత్తర్వులు ఉన్నా, హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్‌ను బుధవారం న్యాయస్థానం విచారించింది. ఈ సందర్భంగా కోర్టుకు హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి తిరుమలగిరి తహసీల్దార్లు సంచలన విషయాలను వెల్లడించారు. పిటిషనర్ల ఆస్తులను కూల్చాలని గానీ, అక్కడ ఫెన్సింగ్ వేయాలని గానీ తాము హైడ్రాకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వారు ధర్మాసనానికి స్పష్టం చేశారు. కేవలం రక్షణ శాఖ భూములను కాపాడాలని తాము కోరిన మాట వాస్తవమే అయినా, పిటిషనర్ల ప్రహరీ గోడల కూల్చివేతతో తమకు సంబంధం లేదని చెప్పారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి.. రెవెన్యూ అధికారుల నుంచి కనీస అనుమతులు లేకుండా, రికార్డులను పరిశీలించకుండా హైడ్రా సొంత నిర్ణయాలతో ఎలా కూల్చివేతలు చేపడుతుందని నిలదీశారు. 2022 నుంచి ఈ భూములు హైకోర్టు స్టే ఉత్తర్వులు అమల్లో ఉన్నాయని, వాటిని ఉల్లంఘించడం ధిక్కరణ కిందకే వస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇదే క్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్.. కోర్టు దృష్టికి మరో ముఖ్యమైన విషయాన్ని తెచ్చారు. తన పరిధిలో ఇప్పటివరకు దాదాపు 30 నుంచి 40 కూల్చివేతలను హైడ్రా చేపట్టిందని, అయితే ఆయా పనులకు సంబంధించి రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వెళ్లలేదని, అసలు తమకు సమాచారమే లేదని కలెక్టర్ వెల్లడించారు. అధికారుల మధ్య కనీస సమన్వయం లేకుండా, చట్టబద్ధత లేని ఇటువంటి కూల్చివేతలు ఏ ప్రాతిపదికన చేపడుతున్నారో వివరించాలని హైడ్రాను కోర్టు కోరింది. అనధికారికంగా చేపట్టిన ఆ 30-40 కూల్చివేతలపై పూర్తి నివేదికను తదుపరి విచారణ నాటికి సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. అంతేకాకుండా, హైడ్రా ఏర్పాటుకు ముందు భూవివాదాలకు సంబంధించి హైకోర్టు వివిధ సందర్భాల్లో ఇచ్చిన స్టే ఉత్తర్వుల వివరాలేవీ హైడ్రాకు చేరడం లేదని న్యాయస్థానం గుర్తించింది. దీంతో భవిష్యత్తులో కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కీలక ఆదేశాలు జారీ చేసింది. హైడ్రా కార్యకలాపాలు సాగే అన్ని జిల్లాల కలెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న స్టే ఉత్తర్వుల వివరాలను తక్షణమే హైడ్రాకు తెలియజేయాలని సూచించింది. తద్వారా చట్టవిరుద్ధమైన కూల్చివేతలకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేసింది.



## కాళేశ్వరమే కరువును పారదోలే కల్పవల్లి

**కన్నపల్లి పంపులు ఆన్ చేస్తే నీరందించొచ్చు**

**లక్ష క్యూసెక్కుల నీరు వృథా: విద్యాసాగర్‌రావు**

**కరువు రాకూడదనే కాళేశ్వరం నిర్మించారు: దావ వసంత**

జగిత్యాల, ఆగస్టు 12 (ఈవార్తలు): రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని వినియోగించాలని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. జగిత్యాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ కన్నపల్లి పంపులు ఆన్ చేస్తే రైతులకు నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రస్తుతం సుమారు లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా పోతోందని పేర్కొన్నారు. మిడ్‌మానేరు ప్రాజెక్టును నింపి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించారని తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని విద్యాసాగర్‌రావు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో 87.6 శాతం, కోరుట్లలో 89.26 శాతం, ధర్మపురిలో 91.97 శాతం మ్యాపింగ్ పూర్తయిందన్నారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వచ్చిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దావ వసంత మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. కరువు రాకుండా ఉండేందుకే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. రాజకీయాలు ఎన్నికల సమయంలోనే చేయాలని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఆయిల్నేని వెంకటేశ్వర్‌రావు, తుమ్మ గంగాధర్, ఆనంద్‌రావు, శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్, పడిగెల గంగారెడ్డి, అనురాధ, లక్ష్మణ్‌రావు, సన్నిహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ టిమ్స్‌కు మాగంటి గోపీనాథ్ పేరు పెట్టాలి

**ప్రభుత్వం ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలి**

**బీఆర్ఎస్ నేత నవీన్ పటేల్ డిమాండ్**



జూబ్లీహిల్స్, ఆగస్టు 12 (ఈవార్తలు): ఎర్రగడ్డలో నిర్మిస్తున్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రికి దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేరు పెట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నవీన్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు. మాగంటి గోపీనాథ్ సేవలకు నిజమైన నివాళిగా ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా పేద, బడుగు వర్గాలకు ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ఐదు టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని నవీన్ పటేల్ తెలిపారు. అందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో 22 ఎకరాల విస్తీర్ణంలో 1,000 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందన్నారు. ఎర్రగడ్డలో టిమ్స్ ఏర్పాటు కోసం అప్పటి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రత్యేకంగా కృషి చేశారని, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారం అందించారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి స్థలం ఎంపిక నుంచి డిజైన్, నిర్మాణ ప్రక్రియ వరకు మాగంటి గోపీనాథ్ ఎంతో శ్రద్ధ చూపారని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మాగంటి గోపీనాథ్ పనిచేశారని నవీన్ పటేల్ అన్నారు. టిమ్స్ ఆసుపత్రి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్న సమయంలో ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి, సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ వైద్య నిర్మాణాల్లో ఒకటిగా టిమ్స్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అప్పట్లో ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఆసుపత్రి రెండేళ్ల క్రితమే పూర్తయ్యేదని నవీన్ పటేల్ అన్నారు. దివంగత మర్రి చెన్నారెడ్డి సేవల పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని, ఆయన పేరుతో ఇప్పటికే పలు ప్రభుత్వ భవనాలు, సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎర్రగడ్డ టిమ్స్‌కు మాగంటి గోపీనాథ్ పేరు పెట్టేందుకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు మాగంటి గోపీనాథ్ అభిమానులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నవీన్ పటేల్ హెచ్చరించారు.

## నిరుపేద మృతదేహానికి ఎమ్మెల్యే ఆపన్నహస్తం

**అంత్యక్రియలకు రూ.5 వేల సాయం**

రాయికల్, ఆగస్టు 12 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్‌కు చెందిన నిరుపేద దుమల రవి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ చొరవ చూపారు. గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ విజ్ఞప్తి మేరకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే.. అంత్యక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. గ్రామ పంచాయతీ, కుల సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడాన్ని అభినందించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ వార్డును ఎమ్మెల్యే పరిశీలించారు. పలు అనారోగ్య సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నాణేనికి మరో వైపు చూపిస్తా

**ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా గొంతు నొక్కుతున్నారు.. కూటమి సర్కారుపై జగన్ మండిపాటు**



తాడేపల్లి, ఆగస్టు 12 (ఈవార్తలు): ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తమ గొంతు నొక్కేందుకే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపించారు. శాసనసభను దాదాపు రెండేళ్లుగా బహిష్కరిస్తున్నప్పటికీ, శాసనమండలి వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పార్టీ ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో బుధవారం నాడు ఆయన పార్టీ శాసనసభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన పార్టీ అయిన వైసీపీకి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేందుకు ప్రభుత్వం ఇష్టపడటం లేదని, అందుకే ప్రజా సమస్యలను మీడియా ద్వారానే ప్రజల దృష్టికి తీసుకెళ్లి నాణేనికి మరోవైపు చూపిస్తానని స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీకి ఉన్న బలాన్ని ఉపయోగించుకుని ప్రజావాణిని బలంగా వినిపించాలని జగన్ సూచించారు. “గత 74 రోజులుగా డీఎస్సీ కుంభకోణంపై 10 రకాల నిరసనలు చేపట్టాం. పేపర్ లీకేజీ, ఔట్‌సోర్సింగ్ కుంభకోణాలు, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పు వంటి అంశాలను ఆధారాలతో సహా బయటపెట్టాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రమేయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశాం” అని జగన్ వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలకు సంబంధించి 13 త్రైమాసికాల బకాయిలు పేరుకుపోయాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ అన్నారు. సుమారు రూ. 9,100 కోట్లు, రూ. 3,300 కోట్ల బకాయిలు ఉండగా, ప్రభుత్వం కేవలం రూ. 2,900 కోట్లు విడుదల చేసిందని విమర్శిం చారు. ఈ అంశాన్ని మండలిలో లేవనెత్తి చర్చకు పట్టుబట్టాలని ఎమ్మెల్సీలకు సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, పంటలకు నీరందడం లేదని, ఉచిత పంటల బీమా నిలిపివేయడంతో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ ప్రాజెక్టుల పేరుతో ప్రైవేటు సంస్థలకు రాయితీలు కల్పిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని, ప్రభుత్వ సేవల ప్రైవేటీకరణను గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

# ఫ్రీగా నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్

హైదరాబాద్, ఆగస్టు 12 (ఈవార్తలు): వైద్య విద్యలో ప్రవేశం పొందాలనే లక్ష్యంతో నీట్-2027కు సిద్ధమవుతున్న తెలంగాణ విద్యార్థులకు మంచి అవకాశం అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) వచ్చే ఏడాది నిర్వహించనున్న నీట్ యూజీ పరీక్ష కోసం ఉచిత లాంగ్‌టర్మ్ కోచింగ్ అందించనుంది. అర్హత ఉన్న విద్యార్థులు ఆగస్ట్ 22వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సంస్థ కార్యదర్శి కంభంపాటి శారద తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ ప్రత్యేక కోచింగ్ కార్యక్రమంలో మొత్తం 200 మంది విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. ఇందులో 100 మంది అబ్బాయిలు, మరో 100 మంది అమ్మాయిలకు సీట్లు కేటాయించారు. హైదరాబాద్‌లోని చిలుకూరు టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఫౌండేషన్ సీవోఈలో అబ్బాయిలకు.. మహేంద్రహిల్స్ ఫౌండేషన్ సీవోఈలో అమ్మాయిలకు ఉచిత నీట్ శిక్షణ అందించనున్నారు. 2025-26 విద్యా





సంవత్సరంలో ఏదైనా కాలేజీలో ఇంటర్మీడియట్ బైపీసీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఫ్రీ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే నీట్-2026 పరీక్షకు హాజరైన అభ్యర్థులకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ అధికారిక వెబ్‌సైట్ నుంచి నోటిఫికేషన్, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకుని.. దాన్ని పూర్తిగా నింపిన తర్వాత అవసరమైన ధ్రువపత్రాలను జత చేసి.. సంబంధిత జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ (డీసీఓ) ద్వారా నిర్దేశించిన కేంద్రాల్లో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అబ్బాయిలకు సంబంధించిన దరఖాస్తులను చిలుకూరు కేంద్రంలో.. అమ్మాయిల దరఖాస్తులను మహేంద్రహిల్స్ కేంద్రంలో సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ నీట్ ఫ్రీ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకునే విద్యార్థుల నుంచి ఎలాంటి అప్లికేషన్ ఫీజు వసూలు చేయడం లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా ఇందులో ఎంపికైన 200 మంది అభ్యర్థులకు ఉచిత వసతితోపాటు.. నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన కోచింగ్ అందించనున్నట్లు వెల్లడించారు. వైద్య విద్యలో సీటు సాధించాలనుకునే అర్హులైన విద్యార్థులకు ఈ అవకాశం ఎంతో ఉపయోగపడనుందని చెప్పారు. ఈ ఫ్రీ నీట్ కోచింగ్ దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 22 అని.. గడువు ముగిసేలోపు విద్యార్థులు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సగం డిగ్రీ కాలేజీలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాళ్లే!

**75 డిగ్రీ కాలేజీల్లో లేని రెగ్యులర్ ప్రిన్సిపాళ్లు.. ఒక్కో ప్రిన్సిపాల్‌కు రెండు, మూడు కాలేజీల బాధ్యతలు**

హైదరాబాద్, ఆగస్టు 12 (ఈవార్తలు): రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దాదాపు సగం వరకు రెగ్యులర్ ప్రిన్సిపాళ్లు లేకుండానే కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 75 చోట్ల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాళ్లే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ‘క్వాలిఫైడ్ గవర్నమెంట్ డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్’ వెల్లడించింది. ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల దైనందిన పరిపాలనతో పాటు ప్రవేశాలు, విద్యాపరమైన పర్యవేక్షణపై తీవ్ర ప్రభావం పడుతోందని అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఒక్కో ప్రిన్సిపాల్ రెండు, మూడు కళాశాలల అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోందని, దీనివల్ల ఏ ఒక్క కళాశాలపై కూడా పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రవేశాలు, పరీక్షల సమయంలో ధ్రువపత్రాలు, ఉపకారవేతనాలు, హాజరు వంటి అంశాల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.





అధ్యాపకుల నియామకాలు, పదోన్నతుల్లో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలే ఈ ఖాళీలకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం 151 మంది అర్హులైన అధ్యాపకులు పదోన్నతుల కోసం నిరీక్షిస్తున్నారు. వివిధ బ్యాచ్‌ల సీనియారిటీ జాబితాలపై నెలకొన్న వివాదమే ఈ ప్రక్రియకు అడ్డంకిగా మారింది. 1998 బ్యాచ్‌కు చెందిన జూనియర్ అధ్యాపకులను, తర్వాత కాలంలో వచ్చిన 2001, 2002, 2004, 2005 బ్యాచ్‌ల కంటే సీనియర్లుగా గుర్తించాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. ఈ అంశంపై అసోసియేషన్ అధ్యక్షుడు, ఇంగ్లీష్ అసోసియేట్ ప్రొఫెసర్ టీ.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా ఈ 75 ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా కళాశాలల పరిపాలన మెరుగుపడటంతో పాటు, పదవీ విరమణకు చేరువలో ఉన్న సీనియర్ అధ్యాపకులకు సముచిత గౌరవం, అవకాశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మల్యాలలో ఘనంగా యువ సమ్మేళనం

మల్యాల, ఆగస్టు 12 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. యువతలో ఐక్యత, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు సమాజ అభివృద్ధిలో యువత పాత్రపై ఈ సందర్భంగా చర్చించారు. కార్యక్రమానికి యువత పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యువతే దేశ భవిష్యత్తని, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత ముందుండాలని అన్నారు. యువత తమ ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు, యువజన నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## స్కానింగ్ కేంద్రాలు నిబంధనలు పాటించాలి

**ఉల్లంఘిస్తే హెచ్చరిక నోటీసులు**

**ఫారం-ఎఫ్‌ను 5లోగా సమర్పించాలి.. జగిత్యాల డీఎంహెచ్‌వో సుజాత**

జగిత్యాల, ఆగస్టు 12 (ఈవార్తలు): స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత సూచించారు. బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో అధ్యక్షతన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ప్రతి నెల ఫారం-ఎఫ్ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, 5వ తేదీలోగా సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 84 స్కానింగ్ కేంద్రాలకు అనుమతి ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్, నిర్వహణకు సంబంధించిన నిబంధనలను కమిటీ సభ్యులతో చర్చించారు. సమావేశంలో సీనియర్ గైనకాలజిస్ట్ అరుణ, డాక్టర్ విశ్వభారతి, దీపక్‌రెడ్డి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీటి రామకృష్ణారావు, తౌటు రామచంద్రం, అనుగంటి రాజేశం, రవీందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవానికి భద్రత కట్టుదిట్టం

జగిత్యాల, ఆగస్టు 12 (ఈవార్తలు): ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్, శిక్షణ పొందిన పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, బ్యాగులు, పార్సిళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో గుర్తుతెలియని వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు, బ్యాగులు లేదా ఇతర వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వస్తువులను స్వయంగా పరిశీలించకుండా వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తనిఖీల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధోనీ.. మళ్లీ ప్రాక్టీస్

భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే 'లెజెండ్స్ లీగ్ క్రికెట్', ఇండియన్ ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ కోసం ముందస్తు సన్నాహకాల్లో భాగంగా ధోనీ భారత్‌లో జరిగే ప్రతిష్టాత్మక వన్డే టోర్నీ 'విజయ్ హజారే ట్రోఫీ'లో ఆడనున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినప్పటికీ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మెరుపులు మెరిపిస్తున్న ధోనీ.. మ్యాచ్ ప్రాక్టీస్ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. చాలా కాలంగా కేవలం ఐపీఎల్ మ్యాచ్‌లకే పరిమితమైన ధోనీ, మళ్లీ దేశవాళీ మైదానంలో కనిపిస్తారనే వార్త వినగానే ఆయన అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్ జట్టు తరఫున ధోనీ బరిలోకి దిగే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాబోయే లీగ్ టోర్నీల్లో తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కాపాడుకునేందుకు ఈ 50 ఓవర్ల ఫార్మాట్ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ధోనీ భావిస్తున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. కాగా దీనిపై ధోనీ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు.

# ట్రోల్స్ ఆపండి: పీవీ సింధు

సుదీర్ఘ విరామం తర్వాత భారత్ వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌నకు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధమైంది. దాదాపు పదిహేడేళ్ల తర్వాత తొలిసారి న్యూఢిల్లీ వేదికగా ఈ మెగా టోర్నీని నిర్వహించనున్నారు. ఇందుకు ఆగస్టు 17- 23 మధ్య షెడ్యూల్ ఖరారైంది. ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ఈ ఈవెంట్‌ను నిర్వహించనుండగా.. కోతుల బెడద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో కోతులు స్టేడియంలోకి రాకుండా, వాటిని భయపెట్టేందుకు నిర్వాహకులు వింత పద్ధతిని అనుసరించేందుకు సిద్ధమయ్యారు. కోతులను తరిమేందుకు కొండముచ్చుల మాదిరి అరుస్తూ, ఈలల వేసేందుకు ముగ్గురు మనుషులను నియమించారు. అయితే, స్టేడియాలపై విమర్శలు వస్తుండటంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, ఒలంపిక్ పతకాల విజేత సింధు స్పందించింది. "వందకు వంద శాతం. అసలు ఈ విమర్శలు ఎందుకు వస్తున్నాయో నాకైతే నిజంగా అర్థం కావడం లేదు. మన అందరికీ వింబుల్డన్ అంటే ఎంతో ఇష్టం. అక్కడ పావురాలను తరిమేందుకు రఫూస్‌ను ఉపయోగిస్తారు. చాలా ఏళ్లుగా అక్కడ ఇదే కొనసాగుతోంది. ప్రతీ ప్రతిష్టాత్మక క్రీడా ఈవెంట్‌కు సంబంధించి స్థానికంగా ఎన్నో సవాళ్లు ఎదురవుతూ ఉంటాయి. ఇక్కడ కొండముచ్చుల మాదిరి శబ్దాలు చేయడం అదనంగా తీసుకున్న ఒక చర్య. అంతకుమించి ఎన్నో మంచి సదుపాయాలు, ఏర్పాట్లు చేశారు. భారత ఆతిథ్యం ఎలా ఉండబోతుందో ప్రపంచానికి తెలియబోతోంది. వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో వరల్డ్ క్లాస్ ఆతిథ్యం ఉంటుందని నేను వంద శాతం నమ్ముతున్నా" అని పీవీ సింధు ఎక్స్ వేదికగా ట్రోల్స్‌కు కౌంటర్ ఇచ్చింది.



# వాషింగ్టన్ సుందర్ దూరం

భారత్, శ్రీలంక మధ్య ఆగస్టు 15వ తేదీ నుంచి టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. అయితే ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభం కాకముందే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే ఈ టోర్నమెంట్ నుంచి బుమ్రా, సాయి సుదర్శన్ దూరమయ్యారు. లేటెస్ట్ గా మరో ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా టోర్నమెంట్ మొత్తానికి దూరమైనట్లు బీసీసీఐ వర్గాలు స్పష్టం చేశాయి. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో, వాషింగ్టన్ సుందర్ రెండవ టెస్టు కోసం శ్రీలంకకు వెళ్లే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు బీసీసీఐ వైద్య బృందం కూడా తాజాగా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని భారత జట్టు యాజమాన్యానికి పలు సూచనలు కూడా చేసిందట. ఇంగ్లాండ్ పర్యటన సందర్భంగా సుందర్ కు గాయమైంది. అయితే శ్రీలంకతో రెండో టెస్ట్ కోసం సుందర్ సిద్ధంగా ఉంటాడని భావించి.. అతడిని సెలెక్ట్ కూడా చేసింది బీసీసీఐ. కానీ ఇప్పుడు చివరి క్షణంలో, అతడు పూర్తిగా కోలుకోలేదని తప్పించారు. సుందర్ పై పని భారం పడకుండా ఉండేందుకు మరో ప్లేయర్ ను తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా వాషింగ్టన్ సుందర్ ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డే సందర్భంగా గాయపడ్డాడు. అతను హ్యామ్ స్ట్రింగ్ గాయంతో బాధపడుతున్నాడు.



# కుశాల్ మెండిస్, నిస్సంక ఔట్





## శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ

**భారత్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు శ్రీలంక జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 15న గాలే వేదికగా ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ఆ జట్టు కీలక బ్యాటర్లు కుశాల్ మెండిస్, పతుమ్ నిస్సంక గాయాల కారణంగా దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఆల్‌రౌండర్ ధనంజయ డిసిల్వా సారథ్యంలో 16 మంది సభ్యులతో కూడిన జట్టును శ్రీలంక క్రికెట్ (ఎస్-ఎల్‌సీ) బుధవారం ప్రకటించింది.**

గత నెల 19న కొలంబోలో జరిగిన లంక ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) మ్యాచ్‌లో పరుగు తీస్తుండగా కుశాల్ మెండిస్ కుడి తొడ కండరాలకు గాయమైంది. అప్పటి నుంచి అతను జాతీయ హై-పెర్ఫార్మెన్స్ సెంటర్‌లో కోలుకుంటున్నాడు. మరోవైపు మరో ఓపెనర్ పతుమ్ నిస్సంక గత నెలలో లండన్‌లో మణికట్టుకు చేయించుకున్న శస్త్రచికిత్స నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. దీంతో ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు తొలి టెస్టుకు అందుబాటులో లేకుండా పోయారు. ఈ కీలక ఆటగాళ్ల గైర్హాజరీతో సెలక్టర్లు వెటరన్ వికెట్ కీపర్-బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లా వైపు మొగ్గు చూపారు. 2023లో చివరిసారిగా టెస్టు ఆడిన డిక్వెల్లా, 54 టెస్టుల అనుభవంతో మళ్లీ జట్టులోకి వచ్చాడు. భారత్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆడిన అంజలా బండార కంటే డిక్వెల్లా అనుభవానికే సెలక్టర్లు ప్రాధాన్యత ఇచ్చారు. ఇదే ప్రాక్టీస్ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టి ఆకట్టుకున్న ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ కేశర నువంతకు తొలిసారిగా టెస్టు జట్టులో చోటు దక్కింది. పేసర్లు కసున్ రజిత, ఇసిత విజేసుందరపై వేటు పడింది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో 66, 63 నాటౌట్ స్కోర్లతో రాణించిన నిషాన్ మధుష్క జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. జట్టుకు ధనంజయ డిసిల్వా కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, కమిందు మెండిస్ వైస్-కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

**శ్రీలంక జట్టు:**

ధనంజయ డిసిల్వా (కెప్టెన్), కమిందు మెండిస్ (వైస్ కెప్టెన్), లహిరు ఉడార, నిషాన్ మధుష్క, దినేశ్ చండిమాల్, పసిందు సూరియబండార, సోనాల్ డినుషా, నిరోషన్ డిక్వెల్లా (వికెట్ కీపర్), రమేశ్ మెండిస్, ప్రభాత్ జయసూర్య, కేశర నువంత, మిలన్ రత్నాయకే, అసిత ఫెర్నాండో, లహిరు కుమార, విశ్వ ఫెర్నాండో, దిల్షాన్ మధుశంక.

# దేశవాళీ ఆడితేనే చోటివ్వాలి: కపిల్‌దేవ్



భారత జట్టుకు ఆడే క్రికెటర్లను సెలెక్ట్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని బీసీసీఐకి కీలక సూచనలు చేశారు కపిల్ దేవ్. ఈ మధ్యకాలంలో భారత సీనియర్లతో పాటు జూనియర్ క్రికెటర్లు స్పిన్ బౌలింగ్ ఎదుర్కోవడంలో విఫలమవుతున్నారని మండిపడ్డారు. స్వదేశంలో కూడా న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టుల్లో భారత్ ఓడిపోవడం దారుణం అన్నారు. ప్రత్యర్థి బౌలర్లు స్పిన్ అద్భుతంగా వేస్తుంటే.. భారత క్రికెటర్లు నిర్లక్ష్యంగా వికెట్లు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని అంతటికి కారణం, దేశవాళి క్రికెట్ ఆడక పోవడమని గుర్తు చేశారు. ఐపీఎల్ ఆడిన క్రికెటర్లను కూడా భారత జట్టులోకి తీసుకోవడం వల్ల భారత జట్టుకు నష్టం జరుగుతుందన్నారు. దేశవాళి క్రికెట్ లో అద్భుతంగా రాణించిన వాళ్లను మాత్రమే భారత జట్టులోకి తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు. సీనియర్ క్రికెటర్లు కూడా దేశవాళి క్రికెట్ ఆడేలా బీసీసీఐ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడే భారత జట్టు నుంచి మెరుగైన ప్రదర్శన వస్తుందన్నారు. అటు టీ20 మ్యాచ్ లు పెరిగిన నేపథ్యంలో బుమ్రా లాంటి ఫాస్ట్ బౌలర్లు గాయాల బారిన పడుతున్నారని వివరించారు.



# ఇప్పటికైనా కుల్దీప్‌ను తీసుకోవాలి: మురళీ కార్తీక్

భారత జట్టులో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని మురళీ కార్తీక్ కీలక సూచనలు చేశారు. అప్పుడే భారత్ అద్భుతమైన విజయాలను సాధిస్తుందని బీసీసీఐ, సెలక్షన్ కమిటీ సభ్యులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రవీంద్ర జడేజాతో పాటు కుల్దీప్ యాదవ్ జట్టులో ఉంటే గతంలో మెరుగైన ఫలితాలు వచ్చాయని గుర్తు చేశారు. రోహిత్ శర్మ, రాహుల్ ద్రావిడ్ టైంలో కుల్దీప్ యాదవ్ ను బాగా వాడుకున్నారని వివరించారు. దాంతో చాలా మ్యాచ్ లలో భారత్ గెలిచిన విషయాన్ని స్పష్టం చేశారు. కానీ రోహిత్ ను తప్పించిన తర్వాత కుల్దీప్ యాదవ్ కు ఎక్కువగా అవకాశాలు రావడం లేదన్నారు. అతడు మ్యాచ్ విన్నర్ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికైనా కుల్దీప్ యాదవ్ కు ఎక్కువగా అవకాశాలు ఇచ్చి, భారత జట్టును కాపాడాలన్నారు. శ్రీలంకతో జరిగే టెస్ట్ సిరీస్ నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ కూడా ఆడుతున్నాడని వివరించారు.

# కామెంటేటర్‌గా రహానే

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజింక్య రహానే తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాడు. ఇన్నాళ్లు బ్యాట్‌తో క్రీజ్‌లో పరుగుల వరద పారించిన రహానే, ఇప్పుడు కామెంటరీ బాక్స్‌లో తన గళం వినిపించడానికి సిద్ధమయ్యాడు. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌తో అతను వ్యాఖ్యాతగా అరంగేట్రం చేయనున్నాడు. దాదాపు 18 ఏళ్ల సుదీర్ఘ ఫస్ట్-క్లాస్ కెరీర్‌కు ఇటీవలే వీడ్కోలు పలికిన 37 ఏళ్ల రహానే, ఇకపై ఆటను మరో కోణంలో విశ్లేషించనున్నాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లివ్‌లో ప్రసారమయ్యే ఈ సిరీస్‌కు అతను కామెంటరీ ప్యానెల్‌లో చేరాడు. భారత్ తరఫున 85 టెస్టులు ఆడిన రహానే 12 సెంచరీలు, 26 అర్ధ సెంచరీలతో 5,077 పరుగులు సాధించాడు. అతని అపార అనుభవం అభిమానులకు ఆటను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని భావిస్తున్నారు. ఈ కొత్త బాధ్యతపై రహానే స్పందిస్తూ.. "టెస్ట్ క్రికెట్ అత్యున్నతమైనది. ఇన్నాళ్లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించాక, ఇప్పుడు ఆటను మరో కోణం నుంచి చూడటం గౌరవంగా ఉంది. నా అనుభవాలను పంచుకుంటూ, ఆటలోని వ్యూహాలను, కీలక క్షణాలను అభిమానులకు వివరిస్తాను" అని తెలిపాడు. రహానే చేరికతో తమ ప్రసారాలకు మరింత బలం చేకూరుతుందని సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా బిజినెస్ హెడ్ రాజేశ్ కౌల్ ఆశాభావం వ్యక్తం చేశారు.





# హీరోయిన్స్ కూడా అన్ని చేస్తారని నిరూపిస్తా: సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల 'మా ఇంటి బంగారం' సినిమాతో గ్రాండ్ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఆ విజయం తర్వాత ఆమె ప్రెగ్నెంట్ కావడంతో సినిమాలకు కొంత విరామం ఇచ్చారు. ప్రస్తుతం ముంబైలో ఉంటూ తన ప్రెగ్నెన్సీ జర్నీని ఆస్వాదిస్తున్న ఆమె, సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత విశేషాలను పంచుకుంటూ అభిమానులకు అందుబాటులో ఉంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సామ్, తన కెరీర్ ఆరోగ్య పరిస్థితిపై పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. గతంలో తనకు మయోసైటీస్ వచ్చిందని తెలిసిన ప్రారంభంలో చాలా కలవరపడ్డానని సమంత తెలిపారు. ఇకపై తనను సినిమాల్లోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని, కెరీర్ ఏమవుతుందోనని భయపడినట్లు చెప్పారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి బయటపడి తానే సొంతంగా ఒక నిర్మాణ సంస్థను నడిపిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు.

# క్షేమంగా ఉన్నా: ఎన్టీఆర్

సర్జరీ విజయవంతం అయిన నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ సంచలన ట్వీట్ చేశారు. తాను క్షేమంగానే ఉన్నానంటూ ప్రకటించారు. ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో బుధవారం జూనియర్ ఎన్టీఆర్ భుజానికి సర్జరీ జరిగింది. ఈ సర్జరీ పూర్తయిన తర్వాత ఆయన ఆరోగ్యంగా ఉన్నారని హెల్త్ బులిటెన్ కూడా కిమ్స్ వైద్యులు విడుదల చేశారు. ఈ క్రమంలో తన సర్జరీపై స్వయంగా జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. మీ అందరి నుంచి వెల్లువెత్తిన ప్రేమ,



ప్రార్థనలు తనను ముంచెత్తాయి అంటూ వెల్లడించారు. సర్జరీ విజయవంతమైందని పేర్కొన్నారు. తాను క్షేమంగా ఉన్నానని.. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు ఎన్టీఆర్. కిమ్స్ వైద్య బృందానికి తన హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ ఎమోషనల్ అయ్యారు. స్నేహితులు, కుటుంబం, ఫ్యాన్స్ మద్దతు తనకు ప్రతిరోజు బలాన్ని ఇస్తుందని...త్వరలో కలుద్దాం అంటూ పోస్ట్ పెట్టారు. ఇక ఎన్టీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో ఆయన ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. అన్నా నువ్వు త్వరగా కోలుకోవాలి..నీ కోసం ఎంతో ఎదురు చూస్తున్నాం అంటూ కామెంట్స్ చేస్తున్నారు.




# ఇరగదీసేలా 'ఇరుముడి' ట్రైలర్

మాస్ మహారాజా రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా సినిమా ఇరుముడి. ప్రియా భవాని శంకర్, సాయి కుమార్ ప్రత్యేక పాత్రలలో కనిపించనున్న ఈ ఇరుముడి సినిమాకు శివ నిర్వాణ దర్శకత్వం వహించారు. జీవి ప్రకాశ్ సంగీత స్వరాలు సమకూర్చారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమా ట్రైలర్ తాజాగా రిలీజ్ అయింది. ఇందులో తండ్రి సెంటిమెంట్, రవితేజ డైలాగ్స్ అదిరిపోయాయి. రవితేజతో పాటు కూతురు పాత్ర చేసిన బేబీ నక్షత్ర కూడా అదరగొట్టింది. ఇక ఈ ట్రైలర్ లో జీవి ప్రకాశ్ దీ+వీ ఇరగదీశారు. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్, ఇరుముడి సినిమాకు హైప్ తీసుకువచ్చింది. మరి థియేటర్లలో జనాలను ఏ మాత్రం ఆకట్టుకుంటుందో చూడాలి. భక్తి నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా ఈనెల 21వ తేదీన థియేటర్స్ లలో విడుదల కానుంది.



# టామ్ క్రూజ్‌కు నాపై క్రష్

బాలీవుడ్ నటి మల్లికా శెరావత్ మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. హాలీవుడ్ సూపర్‌స్టార్ టామ్ క్రూజ్‌కు తనపై క్రష్ ఉందని, ఆయన తనకు సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా మెసేజ్‌లు కూడా చేస్తుంటారని ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. త్వరలో ప్రారంభం కానున్న 'ది ట్రెయిటర్స్ 2' అనే రియాలిటీ షోలో ఆమె ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ షోలో తోటి కంటెస్టెంట్ ఆదిత్య కులశ్రేష్ఠ, "మీకు ఎవరిపైనైనా క్రష్ ఉందా? లేక మీపైనే అందరికీ క్రష్ ఉంటుందా?" అని మల్లికాను ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ.. "నాపైనే అందరికీ క్రష్ ఉంటుంది. ఇటీవల టామ్ క్రూజ్‌కు కూడా నాపై క్రష్ ఏర్పడింది. నేను అబద్ధం చెప్పడం లేదు. నా దగ్గర ఫోన్ ఉండుంటే, మేమిద్దరం కలిసి పార్టీ చేసుకున్న వీడియోలను మీకు చూపించేదాన్ని" అని బదులిచ్చారు. టామ్ క్రూజ్ అద్భుతమైన వ్యక్తి అని ఆమె కితాబిచ్చారు.

# అతడు అత్యుత్తమం

వరుస హిట్స్‌తో తెలుగు, తమిళ చిత్రాల్లో మోస్ట్ వాటెంట్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న యంగ్ బ్యూటీ ప్రీతీ ముకుందన్ నుంచి వస్తోన్న రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం 'అనిబిల్ అవన్'. ఈ మూవీలో అశోక్ సెల్వన్ హీరోగా నటిస్తుండగా,, ఆర్. కార్తికేయన్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ నంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ప్రీతీ ముకుందన్ సినిమ విశేషాలు పంచుకుంది. 'ముందుగా చెప్పాలంటే.. ఈ స్పీచ్ కోసం నేను ఎలాంటి ప్రిపరేషన్స్ చేసుకోలేదు.. కానీ ఈ రోజు మీ అందరినీ ఇక్కడ చూడటం నాకు చాలా సంతోషంగా ఉంది. ప్రొడ్యూసర్ అభినయ సెల్వమ్ మేడం.. నాపై నమ్మకం ఉంచినందుకు మీకు చాలా ధన్యవాదాలు. అశోక్ సెల్వన్ మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో కూడా నాకు నిజంగా తెలియడం లేదు. నేను కలిసి పనిచేసిన అత్యుత్తమ వ్యక్తులలో మీరు ఒకరు.





# జైలులో ఉన్నవాళ్లే మంచివాళ్లు

నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం తర్వాత ఎదురైన వివాదాల్లో అరెస్ట్ అయి, దాదాపు నెల రోజుల పాటు జైలు జీవితం గడిపిన రియా చక్రవర్తి తన చేదు అనుభవాలను పంచుకున్నారు. కామెడీయన్ తన్మయ్ భట్ యూట్యూబ్ టాక్ షోలో పాల్గొన్న ఆమె, జైలు గోడల మధ్య గడిపిన రోజుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలులో ఖైదీలు సమయాన్ని ఎలా గడుపుతారని తన్మయ్ అడిగిన ప్రశ్నకు రియా సమాధానమిస్తూ.. అక్కడ ఉన్న మహిళలు పాటలు పాడుకుంటూ, డ్యాన్సులు చేస్తూ, 'తేచా' అనే సాంప్రదాయ కారారం తయారుచేసుకుంటూ కాలక్షేపం చేస్తారని చెప్పారు. "బయట ఉన్న మనుషుల కంటే జైలు లోపల ఉండేవారే చాలా మంచివారు. విచారణ ఎదుర్కొంటున్న మహిళా ఖైదీల్లో చాలామంది నిర్దోషులుగా ఉంటారు. అక్కడ ఎలాంటి అంతస్తులు, వ్యత్యాసాలు ఉండవు. అందరూ సమానమే. అక్కడ మనుషులకు పేర్లు ఉండవు, కేవలం నంబర్లు మాత్రమే ఉంటాయి" అని అన్నారు. తనకు కేటాయించిన నంబర్ గుర్తుందా అని ప్రశ్నించగా, చెప్పినప్పటికీ వెంటనే కాస్త నవ్వుతూ గుర్తులేదు అని దాటవేశారు.

# ఎవరికో నచ్చేలా ప్రవర్తించను



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఇండస్ట్రీని ఊపేస్తోంది. తెలుగు, హిందీ, భాషల్లో వరుస హిట్లు అందుకుంటూ బాక్సాఫీసును షేక్ చేస్తున్నారు. ఇటీవల 'కాక్‌టైల్-2' భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె ప్రస్తుతం రణబాలి, మైసా వంటి భారీ ప్రాజెక్ట్స్ షూటింగ్స్‌లో పాల్గొంటూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక తన వ్యక్తిగత జీవితం, సోషల్ మీడియా ప్రవర్తన, సినిమాల పట్ల ఉన్న భయం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ రోజుల్లో సోషల్ మీడియాలో నిలబడాలంటే వేరొకరిని అనుకరించడం కాకుండా నిజాయితీగా ఉండడమే కీలకమని రష్మిక చెప్పారు. "ఎవరికో నచ్చడం కోసం ఒక కృత్రిమమైన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడం నాకు ఇష్టం ఉండదు. నా సోషల్ మీడియా ఖాతాల్లో నేను ఏది పోస్ట్ చేసినా అది నా నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉంటుంది. నా ఆలోచనలు, స్నేహితులతో గడిపే సరదా క్షణాలు, ప్రయాణాల గురించి ఎటువంటి భయం లేకుండా ఓపెన్‌గా షేర్ చేసుకుంటాను. అందుకే ప్రేక్షకులు నన్ను తమ ఇంట్లోని మనిషిలా చూస్తారు" అని ఆమె చెప్పారు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467